# టీడీపీలో వర్గపోరు.. వైసీపీలో హుషారు

- టీడీపీ మండల అధ్యక్షుడి మార్పుపై ఉత్కంఠ
- పరిస్థితిని అనుకూలంగా మార్చుకుంటోన్న వైసీపీ
- నవ వ్యూహాలతో వైసీపీ యువ నాయకుడు



**ఇది కద నిజం, కుక్కునూరు:**
2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి అఖండ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం దిగ్విజయంగా పాలనను సాగిస్తూ.. ప్రధాన ప్రతిపక్షం అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఛాన్స్ ఇవ్వకుండా దూసుకెళ్తోంది. దీంతో ఆ పార్టీ నాయకత్వం, కార్యకర్తలు ఢీలా పడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇలా రాష్ట్రం మొత్తం సేమ్ ఇదే సీన్ కనిపిస్తుంటే.. ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గంలోని కుక్కునూరు మండలంలో మాత్రం వైసీపీ రెట్టించిన ఉత్సాహంతో దూసుకుపోతోంది. దీనికి కారణం టీడీపీలో ఉన్న వర్గపోరే అని తెలిసింది. కుక్కునూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి ఎక్కువ బలం ఉంది. అందుకే వైసీపీ ప్రభుత్వంలో సైతం మండలంలో టీడీపీ ఎక్కువ పంచాయితీలను గెలుచుకుంది. దీనికి కారణం అక్కడ మండల అధ్యక్షుడిగా చేసిన కాపు సామాజిక వర్గానికి చెందిన ములిశెట్టి నాగేశ్వరావు అని చెబుతుంటారు. ఆయన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారు. వైసీపీ అధికారంలో సైతం కార్యకర్తలకు ఆయన అండగా నిలిచారు. అంతేకాకుండా సామాజిక, సేవా కార్యక్రమాలు సైతం చేస్తూ అధిష్టానం దృష్టిలో పడ్డారు. అందుకే ఒకానొక సందర్భంలో కుక్కునూరులో పర్యటించిన నారా చంద్రబాబు నాయుడు సైతం ఆయనను బహిరంగంగానే అభినందించారు. అయితే, ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి అంతా మారిపోయింది.తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత కుక్కునూరు మండలంలోని టీడీపీలో వర్గపోరు తారాస్థాయికి చేరుకుంది. మండల అధ్యక్షుడిగా ఉన్న నాగేశ్వరావు ఒంటెద్దుపోకడగా వ్యవహరించడంతో పాటు అవినీతికి పాల్పడుతున్నాడని పార్టీలోని మరో వర్గం తీవ్రంగా ఆరోపిస్తోంది. దీన్ని పదే పదే అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లింది. దీంతో ఆయనను తప్పిస్తారనే ఊహాగానాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. టీడీపీలో నెలకొన్న ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ కేడర్‌లో పునరుత్తేజాన్ని నింపుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో వైద్యకళాశాలల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ తలపెట్టిన కోటి సంతకాల కార్యక్రమాన్ని సైతం కుక్కునూరు మండలంలో ఆ పార్టీ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. దీనితో పాటు అధికార కూటమి నాయకుల అవినీతి, అక్రమణలపైనా ఫోకస్ చేశారు. మొత్తానికి 2029లో జరిగే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కుక్కునూరు మండలంలోని యువ అధ్యక్షుడు నవ వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. ఇలా తెలుగుదేశం పార్టీలో జరుగుతున్న వర్గ పోరు.. వైసీపీకి అనుకూలంగా మారిపోయింది. మరి రానున్న రోజుల్లో ఈ పరిస్థితి ఇలాగే ఉంటుందా? లేకపోతే సైకిల్ పార్టీ పుంజుకుంటుందా? అన్నది చూడాలి.

# జమ్మిగూడెం సర్పంచ్ రేసులో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో ముద్దిన వెంకట నర్సమ్మ నామినేషన్







**ఇది కద నిజం,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కోసం బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో శ్రీమతి ముద్దిన వెంకట నర్సమ్మ మంగళవారం నామినేషన్ వేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జుజ్జురి వెంకన్న, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీ రామూర్తి, నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మరియు సీనియర్ నాయకులు కాసాని చంద్రమోహన్, మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఈ నామినేషన్ ప్రక్రియ జరిగింది. ?జమ్మిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, శ్రీమతి ముద్దిన వెంకట నర్సమ్మ వెంట భారీ ర్యాలీగా గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం ఆమె సర్పంచ్ పదవికి తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ముద్దిన రాములు, మిద్దిన కొండయ్య, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కు రంగారెడ్డి జిల్లా అంతా సిద్ధం.

- జోరుగా సన్నాహక సమావేశాలు.
- అన్నీ నియోజకవర్గాలో పోస్టర్ ఆవిష్కరణలు.
- పెద్ద ఎత్తున తరలి రండి: రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి.
- కదం కదం కలుపుదాం..... ఏకమై ఉద్యమిద్దాం.....: జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సలీమ్, సత్యనారాయణ.

**ఇది కద నిజం,**
టీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ చలో హైదరాబాద్ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలనున్నారు.రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణ ల నెత్రుత్వ%శీ%లో జిల్లా అంతటా విస్తృతంగా పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ పిలుపు మేరకు జిల్లా నుండి పెద్ద ఎత్తున ప్రింట్ మరియు ఎలాక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని అన్నీ నియోజకవర్గాల్లో పోస్టర్ ఆవిష్కరణలు జరుగగా పెద్ద ఎత్తున జర్నలిస్టులు హాజరయ్యారని తెలిపారు. డిసెంబర్ 3 న సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు అన్నీ నియోజకవర్గాల నుండి ప్రింట్, ఎలాక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలి వెళ్లానున్నారు. సోమవారం ఒక్కరోజే ఇబ్రహీంపట్నం, షాద్ నగర్, మహేశ్వరం, ఎల్ బీ నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లో ఈ సమావేశాలు నిర్వహించారు.ఇప్పటికే శేరిలింగంపల్లి, రాజేంద్ర నగర్ లలో కార్యక్రమం పూర్తి అవ్వగా, కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాల రిపోర్టర్లు షాద్ నగర్ సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయా నియోజకవర్గాల నుండి 3 వ తేదీ బుధవారం నాడు ఉదయం 9 గంటలకు వాహనాల్లో ర్యాలీలుగా బయలుదేరనున్నారు. ఈ మేరకు ఆయా నియోజక వర్గాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులతో కలిసి ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ పిలుపుమేరకు ఉదయం 10 గంటల వరకు ధర్నా స్థలానికి చేరుకుంటామని రంగారెడ్డి జిల్లా శాఖ స్పష్టం చేసింది.విజయవంతం చేయండి...శ్రీకాంత్ రెడ్డి.నగరంలో బుధవారం జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండీ సలీమ్ పాషా, కార్యదర్శి మేకల సత్యనారాయణ లతో కలిసి మంగళవారం నాడు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు.

# “మానవ సేవే మాధవ సేవ” అనే స్పూర్తితో గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో అన్నదాన కార్యక్రమం

## గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక అన్నదాన కార్యక్రమం



**ఇది కద నిజం,**
యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో,మా సోదరుడు మరియు ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని,మయూరి నగర్, మియాపూర్‌లోని గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.“మానవ సేవే మాధవ సేవ” అనే మహోన్నత స్పూర్తితో,ఈ కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మరియు అనాథ పిల్లలకు భోజన వితరణ అందించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా వినయ్ పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.ఇంతకుముందు కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, పేదలకు ఉచిత అన్నదాన సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు. మానవతా విలువలను విస్తరించడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని,అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మందికి ఉచిత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పులుమామిడి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సిహెచ్ లక్ష్మణ్ నామినేషన్

**ఇది కద నిజం,పులిమామిడి:**
నవాబుపేట్ మండల పరిధిలోని పులుమామిడి గ్రామానికి చెందిన సిహెచ్ లక్ష్మణ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో పులుమామిడి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల అధికారికి నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, “ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా. గ్రామంలోని ప్రతి సమస్యను కులాలకు అతీతంగా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాను” అని లక్ష్మణ్ అన్నారు. గ్రామ ప్రజల



సంక్షేమం కోసం పలు హామీలు కూడా ఆయన వెల్లడించారు. కుటుంబంలో ఎవరైనా మరణించినప్పుడు ఆ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేస్తానని చెప్పారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను పూర్తి చేస్తామని, ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను బలోపేతం చేస్తామని ప్రకటించారు.అలాగే పులుమామిడి గేటు నుండి గ్రామం వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయడం, ప్రస్తుతం ఒకటే బస్సు కారణంగా ప్రజలు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నివారించేందుకు రెండు బస్సులు రాకపోకలు ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు వేయించడం కూడా తన ప్రాధాన్యతల్లో ఒకటని చెప్పారు.“గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరిస్తా. మాట నిలబెట్టుకునే నాయకత్వాన్ని చూపిస్తా” అని లక్ష్మణ్ హామీ ఇచ్చారు. అక్కలు చెల్లెలు, అన్నదమ్ములు సహా పులుమామిడి గ్రామ ప్రజలు తనపై ఆశీస్సులు ఉంచి, భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభిలషించారు.

# నాలా పనులకు ట్రాఫిక్ డైవర్షన్ పరిశీలన

**ఇది కద నిజం:**
ఆర్కే నగర్ బందర్ పోచమ్మ దేవాలయం కమాన్ ముందు వర్షం పడ్డప్పుడల్లా చిన్న చెరువుల తయారవుతుండడంతో పైన నుంచి వచ్చేటువంటి వర్షపు నీటిని నాళాలోకి మళ్లించేందుకు బాక్స్ డ్రైన్ కట్టడం కోసం దాదాపు 50 లక్షల రూపాయలు మంజూరైన విషయం తెలిసినదే. అదేవిధంగా వర్షం పడ్డప్పుడల్లా ఆర్కే నగర్ బ్రిడ్జి కింద పెద్ద మోతాదులో నీరు ఆగడంతో వాహన చోదకులకు అనేక ఇబ్బందులు కలుగుతున్న సందర్భంగా పైప్లైన్ పనులు చేపట్టేందుకు దాదాపు 25 లక్షల రూపాయలు మంజూరైనవి.ఈరోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, జిహెచ్ఎంసి అధికారులు మరియు మల్కాజిగిరి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా గారి తో కలిసి ఆర్కే నగర్ బ్రిడ్జి కింద మరియు ఆర్. కే నగర్ బందరు పోచమ్మ దేవాలయం వద్ద చేపట్టనున్న నాలాపనుల కోసం ట్రాఫిక్ అంతరాయం కాకుండా పరిశీలించి ప్రణాళిక రచించడం జరిగినది.వర్షాకాలం తగ్గడంతో ఇది సరైన సమయం కావడంతో జిహెచ్ఎంసి ఈ పనులను చేపట్టేందుకు ముందుకు రావాల్సి వచ్చినది, ఇది ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందేస్తుగా ట్రాఫిక్ సిఐ తో కలిసి తల పరిశీలన చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి ట్రాఫిక్ సి. ఐ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మాన్, ఏ. ఈ నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, నందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా మాచర్ల సమీపంలోని సాగర్ కుడి కాలువలో దూకినప్రేమజంట ప్రియురాలు మృతదేహం లభ్యం ప్రియుడు మృత దేహం కోసం గాలింపు ఇరువురు మాచర్ల వాసులు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....

